క్లుప్తంగా

కొత్తపాళెంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువత

కోట: కొత్తపాళెం ఉన్నతపాఠశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ సిబ్బంది దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా సీతారామ ధార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు నేదురుమల్లి హరీష్‌చంద్రారెడ్డి, రామిశెట్టి, దీవి అనంతాచార్యులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం రేపు

చిట్టమూరు: మండల సర్వసభ్య సమావేశం రేపు సోమవారం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ



సీఐకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎస్‌ఐలు

నాయుడుపేటటౌన్: నాయుడుపేట పోలీస్‌స్టేషన్ అర్బన్ సీఐగా కె.నర్సింహారావు శనివారం బాధ్యతలను స్వీకరించారు. నెల్లూరు 5 పట్టణ సీఐగా పనిచేస్తున్న నర్సింహారావు వీఆర్‌కు బదిలీ అయి నాయుడుపేట సీఐగా కొత్తగా బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేసిన సీహెచ్ ప్రభాకర్‌రావు గుంటూరు జిల్లాకు వెళ్లారు. కొత్తగా బాధ్యతలను చేపట్టిన సీఐను ఎస్‌ఐలు క్రిష్టయ్య, శ్రీకాంత్, వేణు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

సైదాపురం: రోగుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంటికే పంపుతామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య హెచ్చరించారు. సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రధానంగా ఇక్కడ పనిచేసే సిబ్బంది రోగులతో వ్యవహరించే తీరు మార్చుకోవాలంటూ ఆయన సిబ్బందికి సూచించారు. సిబ్బంది పనితీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సైదాపురం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ప్రక్షాళన చేస్తామన్నారు.

తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు



చలువ పందిళ్ల ఏర్పాటు చేస్తున్న దృశ్యం

డక్కిలి: దేవునివెల్లంపల్లిలో వెలిసియున్న స్తంభాలగిరీశ్వరయ్యస్వామి తిరునాళ్లకు రెండు రోజులుగా ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చలువ పందిళ్లు, కల్యాణ వేదిక, ఆర్చీలు ఏర్పాట్లకు, దర్శనానికి క్యూల ఏర్పాట్లను ఆలయ ఈఓ శ్రీధర్‌నాయుడు, చైర్మన్ నర్రావులు ప్రకాశంనాయుడు దగ్గరుండి చేయిస్తున్నారు.

నేడు అంకురార్పణ..

ఆదివారం ఉదయం 7గంటలకు ధ్వజారోహణంతో తిరునాళ్లు ప్రారంభమవుతాయని ఆలయ ఈఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు.

కిక్కిరిసిన రాపూరమ్మ ఆలయం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రాపూరు: గ్రామ దేవత రాపూరమ్మ ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. అమ్మవారికి జాతరలో భాగంగా రెండవ రోజు ఉదయం అభిషేకం, పూలంగి సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం ఎదుట మైల ముగ్గువేసి అమ్మవారికి దిష్టితీసివేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి గంగపెట్టెను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు.

మళ్లీ జగనన్ననే ఆశీర్వదిస్తాం

- రెండో రోజూ అట్టహాసంగా 'జగనన్నే మా భవిష్యత్తు'
- స్టిక్కర్లు అంటిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ ముందుకు

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' నినాదం మార్మోగింది. పార్టీ నేతలు, కార్యకర్తలు, గృహసారథులతో హోరెత్తింది. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. నేతలు గడప గడపకూ వెళ్లి స్టిక్కర్లు అంటించారు. ఇన్నాళ్లు ఆదుకుంటున్న జగనన్న మళ్లీ సీఎం అయ్యేలా ఆశీర్వదిస్తామని లబ్ధిదారులు చెప్పడంతో నేతల్లో ఆనందాన్నిచ్చింది.



నాయుడుపేటలో కరపత్రాలు అందజేస్తున్న కటకం దీపిక

నాయుడుపేటటౌన్: పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక ఇంటింటికీ వెళ్లి ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన వివరాలు తెలుపుతూ కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలనను వివరించారు. ఇంకా పట్టణ, మండల జేసీఎస్ కన్వీనర్లు చదలవాడ

చిట్టమూరులో..

చిట్టమూరు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని రెండో రోజూ మండలంలోని గునపాటిపాళెం గ్రామంలో నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు చిప్పల వెంకటయ్య, జేసీఎస్ మండల ఇన్‌చార్జి చేరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పకీరయ్య, సర్పంచ్ పోలయ్య పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: మండలంలోని గోనుపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి నేత శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరు: తాళ్వాయిపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కల్పన, నేతలు వీరకుమార్, బాలసుబ్రమణ్యం, వీరయ్య, మణి, చలపతి, శీనయ్య పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: తిమ్మనగారిపాళెం, ఓడూరు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు నిర్వహించారు. సర్పంచ్‌లు గిద్దలూరు సుమలత, నాగిశెట్టి శారదమ్మ, సచివాలయ కన్వీనర్ మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ముద్దుల మనుమడని ఓడూరులోని సులోచనమ్మ కొనియాడింది.

కలువాయిలో..

కలువాయి: జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని కలువాయిలోని లలితానగర్‌లో నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడు పెంచల నరసారెడ్డి, సర్పంచ్ ఓబులమ్మ, నేతలు మూలి నర్సారెడ్డి, వెంకటరత్నారెడ్డి, కొండారెడ్డి, బాలిరెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: బాలిరెడ్డిపాళెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతోపాటు వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

వెంకటగిరి రూరల్: సోమసానిగుంట, కే ఉప్పరపల్లి పంచాయతీల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ తంబిరెడ్డి తనూజరెడ్డి, జేసీఎస్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మస్తాన్, నేతలు తంబిరెడ్డి శివారెడ్డి, సర్పంచ్ విజయమ్మ, సంపూర్ణ, వేముల వెంకటేశ్వర్లు, తిరుమల, రాజారెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, గృహసారథి రవీంద్రారెడ్డి నిర్వహించారు.



పాలకొండసత్రంలో..



చిల్లకూరులో..



మాచవరంలో..



గోవిందపల్లిలో..



గునపాటి గ్రామంలో..



మండలంగోనుపల్లిలో..



తాళ్వాయిపాడులో..



చిల్లకూరులో..



సూళ్లూరుపేటలో..



కలువాయిలో..



బాలిరెడ్డి గ్రామంలో..

చిరస్మరణీయం జగన్ పాలన



బుక్‌లెట్ ద్వారా లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: అవినీతి, పక్షపాతం లేకుండా ప్రజారంజకంగా సాగుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ప్రజల గుండెల్లో చిరస్మరణీయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వెండ్లూరుపాడు, పొన్నపాడు, దండుబాడు, గోనుగుంట, గుర్రాలమిట్ట గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికీ వెళ్లిన కిలివేటికి ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. సర్పంచ్ చిల్లకూరు మునిరత్నంరెడ్డి, ఎంపీపీ కే రఘురెడ్డి, తహసీల్దార్ రావు, ఎంపీడీఓ ఆమోసుబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీపతి, సర్పంచ్‌లు ఆర్ముగం, పర మశివంరెడ్డి, రమణయ్య, రవిరెడ్డి, శశికుమార్, నేతలు మధురెడ్డి, నందారెడ్డి, పురుషోత్తం, భాస్కర్, శ్రీనివాసులు, నరేందర్‌రెడ్డి, రవిరెడ్డి, వాసుమొదలి, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, అహమ్మద్ హుస్సేన్, నరేష్‌రెడ్డి, యువరాజ్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం



విరాళాన్ని అందిస్తున్న లింగారెడ్డి కుటుంబసభ్యులు

నాయుడుపేటటౌన్: విన్నమాల గ్రామంలోని షిరిడీ సాయిబాబా ఆలయానికి నాయుడుపేటకు చెందిన లింగారెడ్డి జయరామిరెడ్డి కుటుంబసభ్యులు శనివారం రూ.లక్ష నగదు విరాళంగా ఆలయ నిర్వాహకులు లక్ష్మీనారాయణరెడ్డికి అందజేశారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి శనివారం జయరామిరెడ్డి, కుమారులు వైఎస్సార్‌సీపీ నేతలు లింగారెడ్డి భానుప్రకాష్‌రెడ్డి, ఎస్‌ఆర్‌ఐ లింగారెడ్డి, జయప్రకాష్‌రెడ్డితో కలిసి ఆలయానికి వచ్చి నగదును అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మహదేవయ్య, అనిల్ రెడ్డి, మధురెడ్డి, ఆళ్ల రాఘవరెడ్డి, జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈస్టర్‌కు ముస్తాబైన సమాధులు



విద్యుద్దీపాలతో అలంకరించిన సమాధితోట

వాకాడు: ఈస్టర్ పండుగను పురస్కరించుకుని శనివారం రాత్రి వాకాడు సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చ్ క్రైస్తవుల ఆధ్వర్యంలో సమాధులను కొత్త అందాలతో తీర్చిదిద్దారు. సమాధితోటలో క్రైస్తవులు ఉదయం నుంచి వారి వారి పూర్వీకుల సమాధులను వివిధ రంగులు, పూలతో అలంకరించారు. అలాగే సమాధుల తోట వద్దకు వచ్చే క్రైస్తవుల కోసం లూథరన్ చర్చి కమిటీ అవసరమైన వసతులను ఏర్పాటు చేశారు. విద్యుద్దీపకాంతులతో సమాధులను దేదీప్యమానంగా వెలిగించారు. రాత్రిపూట కూడా సమాధులను అలంకరించడంలో బంధువుల హడావుడి కనిపించింది.

ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



ర్యాలీలో క్రైస్తవులు



గూడూరులో రన్ ఫర్ జీసస్

వాకాడు: స్థానిక సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కోట, వాకాడు, మండలాల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేము దినకర్‌బాబు ర్యాలీని ప్రారంభించారు. వాకాడు, కోట, చిట్టమూరు మండలాల క్రైస్తవ సంఘ కాపరులు, క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొని వాకాడు నుంచి వెంకన్నపాళెం మీదుగా కోట క్రాస్ రోడ్డు వరకు ర్యాలీని నిర్వహించారు. సంఘకాపరి ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.

కోటలో రన్‌ఫర్ జీసస్

కోట: కోటలో శనివారం రన్‌ఫర్ జీసస్ ర్యాలీని క్రైస్తవ సంఘాలు నిర్వహించాయి. కేవీసీ పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆరాధన ప్రార్థన గీతాలు ఆలపిస్తూ యువత సందడి చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు దినకర్‌బాబు, కార్యదర్శి నోవాబాబు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరురూరల్: పట్టణంలో గూడూరు క్రైస్తవ సంఘాల ఐక్య సువార్త ర్యాలీని స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద దైవజనులు పూలా రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు.

నేత్రదానం

సూళ్లూరుపేట: పట్టణంలోని కీర్తి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న షార్ రిటైర్డ్ ఉద్యోగి కందికట్టు ప్రసాదరావు (70) శనివారం మృతిచెందారు. ఆయన కళ్లను దానం చేశారు. ఆయన సతీమణి కె.విజయకుమారి అనుమతి మేరకు కళ్లదానం చేసి సూళ్లూరుపేటలో 418వ నేత్రదాతగా నమోదయ్యారు. అయితే స్థానిక ఆచార్య భరద్వాజ సేవాసంస్థ వారు శంకర్ నేత్రాలయ వారి సాయంతో కళ్లను సేకరించి మరో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించేందుకు కారకులయ్యారు.

విప్లవ రణభేరిని విజయవంతం చేద్దాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

గూడూరు: విజయవాడలో ఈనెల 16న తలపెట్టిన జైభారత్ సామాజిక విప్లవ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జైభారత్ జాతీయ కార్యదర్శి లోకనాథ్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ మేరకు రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. భాస్కర్‌గౌడ్, శ్యాంసుందరం, వరప్రసాద్, బోస్, నాగరాజు పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం

గూడూరు: పట్టణంలోని వివేకానంద రోడ్డులో కొలువై ఉన్న సీతారాముల దేవాలయంలో నవమి వేడుకల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు.

ప్రతిఇంటా ప్రగతి వెలుగులు



అనంతమడుగులో లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందిస్తున్న సంక్షేమంతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతమడుగు మొయిన్, ఎస్టీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నేదురుమల్లికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. నేదురుమల్లి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. సమస్యలు ఉంటే చెప్పండి మీకు అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. నేదురుమల్లి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సంగీత నృత్యఅకాడమీ చైర్మన్ పాట్లేళ్ల శిరీషా యాదవ్, జేఎస్‌సీ కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ సభ్యులు వెంకటరమణయ్య, నేతలు ప్రభాకర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, జనార్దన్‌రాజు, చెమిర్తి శ్రీనివాసులురాజు పెంచలయ్య పాల్గొన్నారు.

ఓ వర్గం మీడియా దుష్ప్రచారం మానుకోవాలి

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ కార్యక్రమం ప్రారంభం కాకముందే ఖాళీ కుర్చీలను ఫొటో తీసి, పార్టీ కార్యక్రమాలు వెలవెలబోయాయంటూ ఓ వర్గం మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మీడియా చేసే సద్విమర్శలను స్వీకరిస్తామని, ఉద్దేశపూర్వకంగా మీడియా సంస్థల యాజమాన్యాల ఒత్తిడి మేరకు లేనిది ఉన్నట్లుగా చూపడం సరికాదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తుకు రాష్ట్రంలో విశేష స్పందన వస్తోందని తెలియజేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాలను ఆయన పరిశీలించారు. జేసీఎస్ కోఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డి, తిరుపతి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్లు పులిప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బాబీ, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

తిరుపతి జిల్లా తడ మండలం కావలిమిట్ట గ్రామం కాపురస్తుడు ఈగ మురళి S/o ఈగ రాజేంద్రన్ అను నాకు సంబంధించిన ఇంటి పట్టా డాక్యుమెంట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సూళ్లూరుపేట వారి దస్తావేజు నెంబర్లు 2249/2011 దస్తావేజులు తే 02-01-2023 దిన కావలిమిట్ట గ్రామంలోని ఇల్లు ఖాళీ చేసి సూళ్లూరుపేట మండలం [illegible] గ్రామంలో ఇల్లు తీసుకుని కాపురం కొరకు వస్తున్నప్పుడు మార్గ మధ్యమంలో ఆటోలో పోయినవి. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియపరచగలరు.

ఈగ మురళి : 90591 89461

అశ్వవాహనంపై పార్వేటలో రామచంద్రుడు



అశ్వవాహనంపై పార్వేటలో రాములవారు

గూడూరు: స్థానిక కోనేటిమిట్ట ప్రాంతంలో వెలసిన సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీరాముడు అశ్వవాహనంపై పార్వేట (చోర సంహారం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం సీతారాములవారికి హోమం, ప్రత్యేకాలంకరణ, విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం స్వామివారు అశ్వవాహనంపై పార్వేట గ్రామోత్సవం నిర్వహించారు.

ఆటోను ఢీకొన్న లారీ

- మహిళ మృతి.. 8మందికి గాయాలు



కత్తి పోలమ్మ(ఫైల్)

చిల్లకూరు: కూలి చేసుకుని పొట్టపోసుకునే గిరిజనులు.. మిరపతోటలో కోతకు వెళుతూ ప్రమాదానికి గురయ్యారు. వివరాలు.. మండలంలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న నక్కలకాలువ కండ్రిగవాసులు చేడిమాలలోని మిరపతోటలో కూలి పనికి ఆటోలో బయలుదేరారు. వరగలి క్రాస్ రోడ్డు వద్ద మరో ఇద్దరు కూలీలు రావాల్సి ఉండడంతో ఆటోను డ్రైవర్ పక్కన నిలిపాడు. అదే సమయంలో వెనకనుంచి వస్తున్న ఓ ట్రాలీ లారీ వేగంగా ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న కత్తి పోలమ్మ(41) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తుపాకుల సుబ్బమ్మ, మాదా సరోజనమ్మ అనే ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. కట్టా పార్వతి, తుపాకుల శ్రావణి, చుక్కల పోలమ్మ, వెంకటమ్మ, పద్మమ్మ, జయమ్మ అనే ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం తీవ్రంగా గాయపడిన వారిని నెల్లూరుకు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారయ్యాడు. లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గోపాల్ తెలిపారు. ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పరామర్శించారు. సీఐ దశరథరామారావు ఉన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330 | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

[illegible] 17-04-2023 [illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]
గూడూరు బ్రాంచ్ (13478). ఫోన్: 9440905262			
1	180065554712	[illegible]	8.5 గ్రా
సౌత్ మోపూరు బ్రాంచ్ (13479). ఫోన్: 9440905303			
2	3479889001396	[illegible]	33.2 గ్రా
అనంతసాగరం బ్రాంచ్ (13487). ఫోన్: 9440905244			
3	180060552860	[illegible]	14 గ్రా
డి.పి. పల్లి బ్రాంచ్ (13492). ఫోన్: 9440905257			
4	180035896872	[illegible]	15.5 గ్రా
5	180057573297	[illegible]	19 గ్రా
జయంపు బ్రాంచ్ (13496). ఫోన్: 9440905268			
6	180065482022	[illegible]	38 గ్రా
కావలి యడవల్లి బ్రాంచ్ (13497). ఫోన్: 9440905276			
7	33018890027553	[illegible]	28.1 గ్రా
వింజమూరు బ్రాంచ్ (13509). ఫోన్: 9493548217			
8	180065890022	[illegible]	32.1 గ్రా
9	180037798571	[illegible]	24.3 గ్రా
చిట్టేడు బ్రాంచ్ (13551). ఫోన్: 8333894061			
10	33518890011621	[illegible]	26.3 గ్రా
11	33518890006757	[illegible]	18.3 గ్రా
రేబాల బ్రాంచ్ (13553). ఫోన్: 9440905467			
12	180128245844	[illegible]	28 గ్రా

[illegible] 17-04-2023 [illegible]

తేది:09-04-2023, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్